## రైతు సోదరులకు అల్పాహారం అందించిన గంగవరం రత్నం శెట్టి ఫ్యామిలీ



యాడికి, మార్చి 4 (అనంత ప్రభ)
యాడికి లోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఎద్దుల రాతి దూలము పోటీలు, గుర్రపు స్వారీ కార్యక్రమాలను చూడడానికి వచ్చిన స్వామివారి భక్తులు, రైతు సోదరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా యాడికికి చెందిన కీర్తిశేషులు గంగవరం రత్నం శెట్టి వారి కుమారులు, మనవళ్లు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా దాదాపు వెయ్యిమందికి పైగా భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన ఈ అల్పాహార కార్యక్రమం భక్తుల, రైతుల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీధర్, జీఎస్టీ రవితేజ, పవన్, రాజా, రూపేష్, రాజు, వెంకట్, డాక్టర్ నవీన్, రాజేశ్వరి, కీర్తి, రాకేష్ తదితరులు సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు

## అశ్వ వాహనంపై చెన్నకేశవుడు



యాడికి, మార్చి 4 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని అశ్వ వాహనంపై అలంకరించి పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అశ్వ వాహనంపై ఆసీనులైన స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా డిఫెన్స్ టెక్నిక్స్ & కరాటే శిక్షణ కార్యక్రమం.



పుట్టపర్తి, మార్చి 4 (అనంత ప్రభ)
అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు బుధవారం సూపర్ స్పెషాలిటీ సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో డిఫెన్స్ టెక్నిక్స్ అండ్ ట్రైనింగ్ (కరాటే శిక్షణ) కార్యక్రమం నిర్వహించారు.
పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలు ఆత్మరక్షణలో నైపుణ్యాలు అభ్యసించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని, ఎలాంటి అపాయకర పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. మహిళల సాధికారత, భద్రత లక్ష్యంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు తెలిపారు.
విద్యతో పాటు స్వీయ రక్షణ శిక్షణ కూడా ప్రతి యువతికి అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు అధ్యాపకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ల తో పరిశీలన



పుట్టపర్తి, మార్చి 4 (అనంత ప్రభ)
జిల్లావ్యాప్తంగా పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది.
అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ బుధవారం పుట్టపర్తి రూరల్ పరిధిలోని బుగ్గపల్లి పలు ప్రాంతాలలో పోలీసులు అధికారులు ,సిబ్బందితో కలిసి డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.
అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు.
పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు





యాడికి, మార్చి 4 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీలను జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో,యాడికి టీడీపీ మండల నాయకుల సమన్వయంతో ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలనుంచి మొత్తం 14 జతల వృషబాలు పాల్గొనగా, వాటిలో 9 జతలను బుధవారం రాతి దూలానికి కట్టి పోటీలో దింపారు. మిగిలిన జతలకు సోమవారం ఉదయం 7 గంటలకు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ పోటీలను తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని క్లాస్ వన్ కాంట్రాక్టర్, టీడీపీ సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి ప్రారంభించారు. గెలిచిన వృషభాల యజమానులకు మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి 80 వేలు, మూడో బహుమతి 60 వేలు, నాలుగో బహుమతి 40 వేలు, ఐదవ బహుమతి 20 వేలు, ఆరో బహుమతి 10 వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు, విశ్వనాథ్ దడియాల అది, గుండా నారాయణస్వామి, సునీల్, తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాల సందర్భంగా గుర్రాల పోటీలు





యాడికి, మార్చి 4 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు, ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం తొలిసారిగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గుర్రాల పోటీలు నిర్వహించారు. ఈ గుర్రాల పోటీలు చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పోటీల్లో పాల్గొన్న గుర్రాల యజమానులు తమ గుర్రాల ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం గుర్రాళ్ళ పోటీల్లో పాల్గొన్న వారికి గ్రామ పెద్దలు అభినందనలు తెలుపుతూ సన్మానించారు

## కేవలం కోనసీమ మాత్రమే కాదు, అల్లుళ్ళ మర్యాదల్లో యాడికి కూడా ముందే



యాడికి, మార్చి 4 (అనంత ప్రభ )
గుత్తి మండలం తొండపాడు గ్రామానికి చెందిన వేల్పుల గంగాధర్ 36 సంవత్సరాల క్రితం యాడికి మండల కేంద్రము కెనరా బ్యాంక్ సమీపంలో గల బండారు భోగెప్ప లక్ష్మమ్మ దంపతుల కుమార్తె నాగమ్మను వివాహం చేసుకున్నారు. బండారు భోగెప్ప,లక్ష్మమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వివాహం జరిగిన నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం జరిగే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా అల్లుడు వేల్పుల గంగాధర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించడం ఈ కుటుంబంలో ఆనవాయితీగా కొనసాగుతోంది. వివాహము 36 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, కొత్తగా పెళ్లైన అల్లుడికి చేసే మర్యాదలతోనే ఆయనను సత్కరించడం విశేషం.
సాధారణంగా కోనసీమ ప్రాంతంలో కొత్తగా పెళ్లి అయిన అల్లుళ్లను పిలిచి రక రకాల వంటకాలు వడ్డించే సంప్రదాయం గురించి వినిపిస్తుంటుంది. అయితే యాడికిలో కూడా అదే తరహాలో ప్రతి సంవత్సరం పండగలతో పాటు రథోత్సవ తిరుణాలకు అల్లుడిని ఆహ్వానించి ఘనంగా ఆతిథ్యం ఇవ్వడం స్థానికంగా ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. 36 సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ సాంప్రదాయం యాడికి ప్రజల ఆతిథ్య స్వభావానికి నిదర్శనమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం కోనసీమ మాత్రమే కాదు, అల్లుళ్లకు మర్యాదలు చేయడం యాడికి వారికి కూడా పెట్టింది పేరు అని వారు పేర్కొంటున్నారు. ఇలాంటి ఆచారాలు గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబమని కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని పెద్దలు అభిప్రాయపడుతున్నారు


## కర్నూలులో ఉప పోలీసు మహానిరీక్షకుడు కోయ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గుడిసె ఆది కృష్ణమ్మ



ఆదోని, మార్చి 4 (అనంత ప్రభ)
ఈ రోజు కర్నూలు నగరంలోని శిబిర కార్యాలయంలో ఉప పోలీసు మహానిరీక్షకుడు కోయ ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసింది గుడిసె ఆది క్రిష్ణమ్మ , కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు.
ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అలాగే రాజకీయ పార్టీ కార్యక్రమాల నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో చట్ట పరిరక్షణకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అభినందించారు.
ప్రజల భద్రతే ప్రభుత్వ యంత్రాంగానికి ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం మరియు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తామని తెలిపారు. రాజకీయ కార్యక్రమాలు శాంతియుత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారంతోనే సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొంటాయని అభిప్రాయం వ్యక్తమైంది.
ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగింది.

## గ్రామాలు--వార్డుల దాకా ఆదోని జిల్లా ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం ఆదోని జిల్లా జేఏసీ నాయకులు

ఆదోని, మార్చి 4 (అనంత ప్రభ)
ఆదోని జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్‌తో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 109వ రోజుకు చేరుకున్నాయి. కర్నూలు పశ్చిమ ప్రాంతానికి కేంద్రంగా ఉన్న ఆదోనిని ఐదు నియోజకవర్గాలతో కూడిన ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమం కొనసాగుతోంది.
జేఏసీ నాయకులు గ్రామాలు, వార్డుల స్థాయిలో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉద్యమ ఆవశ్యకతను ప్రజలకు వివరించేందుకు కళాజాత, ఆట, మాట, పాటల రూపంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఆదోని పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో, మంగళవారం ఇంద్రనగర్‌లో నిర్వహించిన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆదోని జిల్లా అవసరాన్ని ప్రత్యక్షంగా, కళ్లకు కట్టినట్లు వివరిస్తూ నాయకులు ప్రజల్లో చైతన్యం రేకెత్తించారు.
ముందుముందు ప్రతి వార్డులోని మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలను ఉద్యమంలో భాగసా-




-ములు చేయాలని జేఏసీ నాయకులు కృషి చేస్తున్నారు. "ఆదోని జిల్లా ఉద్యమం రాజకీయాలకు అతీతంగా ప్రజల ఉద్యమం. ప్రజల సంకల్పంతోనే జిల్లా సాధిస్తాం" అని వారు స్పష్టం చేశారు.
ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు కోరుకుంటే జిల్లా ఇస్తామని పేర్కొన్న విషయాన్ని జేఏసీ నాయకులు గుర్తు చేశారు. "మా ప్రాంత ప్రజల అభిలాషను కార్యరూపంలో చూపిస్తాం. అప్పటికైనా ఆదోని జిల్లాను ప్రకటిస్తారా లేదా అనేది ప్రజలకే స్పష్టమవుతుంది" అని వారు పేర్కొన్నారు.
ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా 109 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షల గురించి ప్రభుత్వానికి సమాచారం ఉందని, ఐదు నియోజకవర్గాల ప్రజల భావాలను గౌరవించి వెంటనే ఆదోని జిల్లాను ప్రకటించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.
109వ రోజు రిలే నిరాహార దీక్షలో కుమార్ (వైఎస్సార్ నగర్), పుష్పరాజు (సీపీఐ), ప్రకాష్, రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్ దీక్షలో కూర్చొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వైపీ నాగరాజు, టి. వీరేష్, పగడాల కోదండ, గుమ్మల బాలస్వామి, దేవిశెట్టి ప్రకాష్, గంగపుత్ర ప్రకాష్, దాసరి గోవిందరాజులు, సుజ్ఞానమ్మ, మలిగే రామలింగయ్య, ఎం. జగన్ తదితరులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు.
ఆదోని జిల్లాను ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా కొనసాగుతాయని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు

## సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలుగు రైతు అధ్యక్షులు నారాయణస్వామి



అనంత రూరల్, మార్చి 4 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు బుధవారం రోజున అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో రాప్తాడు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు నారాయణస్వామి వైయస్సార్ కాలనీ మరియు సేవాలాల్ కాలనీ నందు 45 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కళ్యాణదుర్గం తెలుగుదేశం మాజీ యం.యల్.ఏ. హనుమంతురాయ చౌదరి నీ విశ్వేశ్వరరెడ్డి పరామర్శ



అనంతపురం, మార్చి 4 (అనంత ప్రభ)
కళ్యాణ దుర్గం మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ నాయకుడు హనుమంతరాయ చౌదరి అనారోగ్యంతో అనంతపురం నగరంలోని సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా,అక్కడే ఉన్న అతని కుమారుడు మారుతి నాయుడు గారిని,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ పరామర్శించడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, మార్చి 4 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో ముదిగల్లు గ్రామానికి చెందిన చాకలి శివకుమార్, చంద్రకళ, హనుమంతరాయుడు లు మృతి చెందారు..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందులో భాగంగానే నేడు స్థానిక నాయకుల చేత ఒక్కో కుటుంబానికి 50 వేల రూపాయల చొప్పున మొత్తం 1.50 లక్షల రూపాయల తన స్వంత నిధులను అందించారు. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ కూడా అండగా ఉంటుందని తెలిపారు..కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధనుంజయ, మాజీ డీలర్ల సంఘం అధ్యక్షుడు గౌని మంజునాథ్ రెడ్డి, ఊటంకి రామాంజనేయులు, బంట్రోతు మంజు, బంట్రోతు పెద్ద మంజు, డీలర్లు రాజశేఖర్, వెంకటేషులు, అంగడి రామలింగ, బెందుల రామాంజనేయులు, ప్రకాష్, గుర్రప్ప గారి రామంజి, చాకలి నాగభూషణ, చాకలి వన్నూరుస్వామి, చాకలి ఎర్రిస్వామి, వడ్డే తిమ్మరాజు, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.